ఓం.

శ్రీ గురుభ్యో నమః.

బోధాయన ప్రవర ఖణ్డః.

బోధాయనః॥ ఏకఏవఋషిర్యావత్ప్రవరేష్వనువర్తతే। తావత్సమాన గోత్రత్వ మన్యత్రాంగిరసోభృగోః॥ మాధవీయే॥ స్మృత్యంతరే॥ పంచానాంత్రిషుసామాన్యాదవివాహస్త్రిషుద్వయోః। భృగ్వంగిరోగణే ష్వేవం శేషే ష్వేకోపివారయేత్॥ నిర్ణయసింధౌతస్యార్థః। — శేషగోత్రేషు ఏకోపిసమానః ప్రవరో వివాహం వారయేదిత్యర్థః॥ బోధాయనోపి - భృగ్వంగిరసావధికృత్య ద్వ్యార్షేయసన్నిపాతేత్ర్యార్షేయాణా మవివాహః త్ర్యార్షేయసన్నిపాతే పంచార్షేయాణా మవివాహః। భృగ్వంగిరోగణేష్వపిజమదగ్ని గౌతమభరద్వాజేషు ఏకప్రవరసామ్యే అన్యేషా మసామ్యేపాసగోత్రత్వాదవివాహః॥

బోధాయనః॥ గోత్రాణాంతు సహస్రాణి। ప్రయుతాన్యర్బుదానిచ। ఊనపంచాశ దేవైషాంప్రవరాఋషిదర్శనాత్॥ నిర్ణయసింధౌ॥ సప్తభృగవః — వత్సావిదాఆర్ష్టిషేణాయాస్కామిత్రయువావైన్యాశ్శునకా ఇతి॥ స్మృత్యర్థసారే - యాస్కామిత్రయువావైన్యాశ్శునకాః ప్రవరైక్యతః। స్వాంస్వం హిత్వాగణం సర్వేవివహేయుః పరావరైః॥ అథాంగిరసః॥ తేగౌతమాః। భరద్వాజాః కేవ

లాంగిరసశ్చేతిత్రిధా ॥ అత్రిగౌతమాదశ - అయాస్యాః శరద్వంతః కౌమండాః దీర్ఘతమసః ఔశవసః కారేణుపాలేయాః రాహూగణాః సోమరాజకాః వామదేవాః బృహదుక్థాశ్చ ॥ అథభరద్వాజాః - తేచత్వారః భరద్వాజాః గర్గాః ఋక్షాఃకపయ ఇతి॥ అథ కేవలాంగిరసః- హారితాః అంగిరసః కణ్వారథీతరాః ముద్గలాః విష్ణువృద్ధాః కుత్సాః॥

ఆత్రేయాః - ఆత్రేయాః వాద్భుతకాః గవిష్ఠిరాః ముద్గలా ఇతి ॥ అథ విశ్వామిత్రాః - తేదశ - కుశికాః లోహితాః కాక్షకాః కామకాయనాః కతాః ధనంజయాః అఘమర్షణాః పూరణాః ఇంద్రకౌశికా ఇతి॥ అథకశ్యపాః తేపంచ- నిధ్రువాః - కశ్యపాః- శండిలాః రేభాః లౌగాక్షయశ్చ ॥ అథవసిష్ఠాః॥ తేపంచ- వాసిష్ఠాః- కుండినాః ఉపమన్యవః పరాశరాః జాతుకర్ణాశ్చ ॥ అథాగస్త్యాః-తేచత్వారః ఇధ్మవాహాః సాంభవాహాః సోమవాహాఃయజ్ఞ వాహాశ్చ ॥ (అథద్విగోత్రాః-) శౌంగాః శైశిలిణః కాత్యాః అక్షిలాః ఏతేషాం భరద్వాజైః విశ్వామిత్రైశ్చావివాహః। ఏవం కపిలానాం కతానాం సంకృతీనాం పూతిమాషాదీనాంచస్వగణస్థైః వసిష్ఠైశ్శాంగశైశిరైః లౌగాక్షిభిశ్చ వివాహః కశ్యపైరపీతి ప్రయోగపారిజాతే । తేఅహర్వసిష్ఠానక్తం కశ్యపాఃఏషాం వసిష్ఠైఃకశ్యపైశ్చావివాహః॥ దేవరాతస్యజామదగ్న్యైః విశ్వామిత్రైశ్చావివాహ ఇతిప్రయోగపారిజాతే॥ ఆంగిరస ఏకోదేవరాతః - భార్గవ ఏకోదేవరాతః । భార్గవదేవరాతేన జమదగ్నేర్వివాహోనభవతి ॥ ధనంజయానాం విశ్వామిత్రైరత్రిభిశ్చఅవివాహః జాతుకర్ణ్యానాం వసిష్ఠైరత్రిభిశ్చావివాహః॥ దత్తస్యతుజనకగృహీతృగోత్రయోః అవివాహః॥ క్షత్రియ వైశ్యయోః పురోహితగోత్రే అవివాహః ॥ సర్వేషాంస్వగణే వివాహోనాస్తి॥ బహ్వృచాంపరిశిష్టే

యద్యపి కపిభరద్వాజయోః వివాహఉక్తఃతథాపిస్మృత్యర్థసారాదానిషిద్ధః—సర్వత్రతత్తద్దేశశిష్టకులాచారేణ వ్యవస్థాజ్ఞేయా॥ భరద్వాజాశ్చకపయః గర్గారాక్షాయణా ఇతి చత్వారోపి భరద్వాజగోత్రికాన్నాన్వయుర్మిథః॥

అథగోత్రప్రవరాః భృగుగణే

౧. ౧. వత్సానాం - భార్గవచ్యావన ఆప్నవానఔర్వ జామదగ్నేతి ౫

౨. భార్గవౌర్వజామదగ్నేతి త్ర్యార్షేయమ్.

౩. భార్గవచ్యావ నాప్నవానేతి త్ర్యార్షేయమ్.

౨. ౪. విదానాం భార్గవచ్యావన ఆప్నవానఔర్వవైదేతి ౫

౫. భార్గవౌర్వ జామదగ్న్యేతి ౩-ఏతౌ ౪—౫ జామదగ్న్య సంజ్ఞౌ.

౩. ౬. ఆర్ష్టిషేణానాం. భార్గవచ్యావనఆప్నవానఆర్ష్టిషేణానాం అనూపాః ౫

౭. భార్గవఆర్ష్టిషేణ అనూపేతి ౩-ఏషాంపరస్పరమ వివాహః

౮. వాత్స్యానాం- భార్గవచ్యావనఆప్నవానేతి ౩

౯. వత్సపురోధసయోః భార్గవచ్యావన ఆప్నవానవత్స పౌరోధసేతి ౩.

౧౦. బైజవనైమథితయోః భార్గవచ్యావనఆప్నవాన బైజవనైమథితేతి ౫ ఏషాం పరస్పర మవివాహః

౪. ౧౧. ఆయాస్యానాం- భార్గవవైతహవ్యసావేదసేతి ౩.

౫. ౧౨. మిత్రయువానాం - భార్గవవాధ్ర్యశ్వదివోదాసేతి,

,, ౧౩. భార్గవచ్యావనదివోదాసేతి ౩.

,, ౧౪. వాధ్ర్యశ్వేత్యేకోవా ౧.

౬-౧౫. వైన్యానాం- భార్గవవైన్యపార్థేతి ౩ ఏతేశ్యైతాః

౭-౧౬. శునకానాం - శునకేతివా ౧.

౭- ౧౭. గార్త్స్నమదేతివా ౧.

,, ౧౮. భార్గవగార్త్స్నమదేతి ౨ ద్వ్యార్షేయమ్

,, ౧౯. భార్గవశౌనహోత్రగార్త్స్నమదేతి ౩.

,, ౨౦. వేదవిశ్వజ్యోతిషాం- భార్గవవేద వైశ్వజ్యోతిషేతి

,, ౨౧. శాఠరమాఠరాణాం- భార్గవశాఠర మాఠరేతి ౩.
అయస్కమిత్రి యువవైన్యశునకానాం ప్రవర్త్యైసత్యః
స్వగణె అవివాహః అన్యైస్సర్వైర్వివాహః,
అథాంగిరోగణే - గౌతమాదశ.

౧-౧. ఆయాస్యానాం - ఆంగిరస ఆయాస్యగౌతమేతి

౨-౨. శరద్వతానాం- ఆంగిరసగౌతమశారద్వతేతి ౩.

౩-౩. కౌమండానాం - ఆంగిరసఔచథ్య కాక్షీవంత గౌతమకౌ
మాండేతి ౫.

,, ౪. ఆంగిరస ఆయాస్యఔశిజగౌతమ కాక్షీవదితి ౫.

,, ౫. ఆంగిరసఔచథ్యగౌతమ ఔశిజకాక్షీవదితి ౫.

,, ౬. ఆంగిరసఔశిజ కాక్షీవదితి ౩.

,, ౪-౭ దీర్ఘతమసాం - ఆంగిరస ఔచథ్యకాక్షీవతగౌతమ దైర్ఘ
తమసేతి ౫.

౫-౯. ఔశనసాం ఆంగిరస గౌతమఔశనసేతి ౩

౬-౧౦ కారేణుపాలానాం - ఆంగిరసగౌతమకారేణుపాలేతి ౩

౭-౧౧ రాహూగణానాం-ఆంగీరస రాహూగణ గౌతమేతి ౩

౮-౧౨ సోమరాజకానాం - ఆంగీరస సోమరాజకగౌతమేతి ౩

౯-౧౩ వామదేవానాం - ఆంగీరస వామదేవగౌతమేతి ౩

౧౦-౧౪ బృహదుక్థానాం - ఆంగీరసబార్హదుక్థ గౌతమేతి ౩

,, ౧౫ ఆంగీరస వామదేవబార్హదుక్థేతి ౩

,, ౧౬ ఉచథ్యానాం - ఆంగీరసఔచథ్యగౌతమేతి ౩

,, ౧౭ ఔశిజానాం - ఆంగీరస ఔశిజకాక్షీవతేతి ౩

(క్వచిదిత్యాపస్తంబః)

,, ౧౮ ఆంగీరస ఆయాస్యఔశిజ గౌతమకాక్షీవతేతి ౫

(క్వచిదితికాత్యాయనః)

,, ౧౯ రఘువానాం - ఆంగీరసరాఘువగౌతమేతి ౩ ఇతికేచిత్.

సర్వేషాంగౌతమానాం పరస్పర మవివాహః

అంగిరోగణేభరద్వాజాశ్చత్వారః

౧-౧ భరద్వాజానాం - ఆంగీరసబార్హస్పత్యభారద్వాజేతి ౩

౨-౨ గర్గాణాం ఆంగీరసబార్హస్పత్య భారద్వాజగార్గ్యశైన్యేతి౫

.. ౩ ఆంగీరసశైన్యగార్గ్యేతి ౩

,, ౪ భారద్వాజగార్గ్యశైన్యేతి ౩

,, ౫ గర్గభేదానాం - ఆంగీరసతైత్తిరకాపిభువేతి ౩

౩-౬ ఋక్షాణాం - కపీనాంచ - ఆంగీరసబార్హస్పత్య భరద్వా
జవాందన మాతవచసేతి ౩

,, ౭ ఆంగీరసవాందనమాతవచసేతి ౩

౪_ ౮ కపిలానాం - ఆంగీరస ఆమహీయవబురుక్షయవసేతి 3

౯ ఆత్మభువాం - ఆంగీరస భారద్వాజబార్హస్పత్య మంత్రి
వర ఆత్మభువేతి ౫. (నవానాం భరద్వాజానామ
వివాహః)

అథ కేవలాంగీరసాః - ౧౨.

౧- ౧ హరితానాం ఆంగీరసాంబరీష యౌవనాశ్వేతి 3

,, ౨ మాంధాతృ ఆంబరీష యౌవనాశ్వేతి 3

౨_ ౩ కుత్సానాం - ఆంగీరస మాంధాతృకౌత్సేతి 3

౩- ౪ కణ్వానాం - ఆంగీరస ఆజమీఢకాణ్వేతి 3

౫ ఆంగీరసఘోరకాణ్వేతి 3

౪-౬ రథీతరాణాం - ఆంగీరస వైరూపరాథీతరేతి 3

,, ౭ ఆంగీరస వైరూపపార్షదశ్వేతివా 3

,, ౮ అష్టాదంష్ట్రి పార్షదశ్వవైరూపేతివా 3

౫-౯ ముద్గలానాం - ఆంగీరసభార్మ్యశ్వమౌద్గల్యేతి 3

,, ౧౦ తార్క్ష్యభార్మ్యశ్వమౌద్గల్యేతి 3

,, ౧౧ ఆంగీరస - తార్క్ష్యమౌద్గల్యేతి 3

౬-౧౨ విష్ణువృద్ధానాం - ఆంగీరసపౌరుకుత్స త్రాసదస్యేతి 3
ఏషాం స్వగణం విహాయసర్వైర్వివాహోవాభవతి
హరితకుత్స యోస్తు నభవతి ఆంగీరసః (౪౦)

అథాత్రిగణే—(౪)

౧-౧ ఆత్రేయాణాం ఆత్రేయఆర్చనానస, శ్యావాశ్వేతి 3

౨-౨ వాధ్భుతకానాం ఆత్రేయ - అర్చనానసవాధ్భుతకేతి 3

,, 3 ధనంజయానాం - ఆత్రేయ - ఆర్చనానసధానంజయేతి 3

౩_ ౪ గవిష్ఠిరాణాం - ఆత్రేయ - ఆర్చనానస గవిష్ఠిరేతి 3

,, ౫ ఆత్రేయగావిష్ఠిర పౌర్వాతిథేతి 3

౪-౬ ముద్గలానాం - ఆత్రేయ - ఆర్చనానస పౌర్వాతిథేతి 3

,, ౭ వామరథ్యానాంసుమంగళానాం బైజవాపానాంచ ఆత్రేయ
ఆర్చనానస ఆతిథేతి 3

,, ౮ ఆత్రేయ ఆర్చనానసగావిష్ఠిరేతివా 3

,, ౯ సుమంగళానాం - అత్రిసుమంగళశ్యావాశ్వేతి 3 (కేచిత్

,, ౧౦ అత్రేః పుత్రికా పుత్రాణాం ఆత్రేయ వామరథ్య పౌత్రికేతి
అత్రీణాందశానాం సర్వేషామవివాహ

అథవిశ్వామిత్రగణే. (౧౦)

౧- ౧ కుశికానాం - విశ్వామిత్రదేవరాత స్వాదలేతి 3

౨- ౨ లోహితానాం - విశ్వామిత్ర అష్టకలోహితేతి 3

3 వైశ్వామిత్రి మాధుచందన అష్టకేతివా 3

౪ విశ్వామిత్రి అష్టకేతి ౨

౩-౫ రౌక్షకాణాం - వైశ్వామిత్ర గాథినరైవణేతి 3

౬ వైశ్వామిత్ర గాథినరైవణేతి 3

౭ వైశ్వామిత్రి రౌక్షక రైవణేతి 3

౪- ౮ కామకాయనానాం - వైశ్వామిత్ర దేవశ్రవ సదైవ
తరసేతివా 3

౫- ౯ అజానాం - వైశ్వామిత్రమాధుచ్ఛంద సాజేతి 3

౧౦ వైశ్వామిత్ర ఆశ్మరథవాధూలేతివా 3

౬- ౧౧ అఘమర్షణానాం-వైశ్వామిత్ర ఆఘమర్షణ కౌశికేతి 3

౭-౧౨ పూరణానాం - వైశ్వామిత్ర పూరణేతి ౨

౧౩ వైశ్వామిత్ర దేవరాత పూరణేతివా ౩

౮-౧౪ ఇంద్రకౌశికానాం - విశ్వామిత్రేంద్ర కౌశికేతి

౯-౧౫ ధనంజయానాం - విశ్వామిత్రమాధుచ్ఛందస ధనంజయేతి. ౩

౧౬ వైశ్వామిత్రమాధుచ్ఛందస అఘమర్షణేతివా ౩

౧౦-౧౭ కతానాం- వైశ్వామిత్ర కాత్యాక్షీలేతి ౩

౧౮ రౌహిణానాం - వైశ్వామిత్రమాధుచ్ఛందసరౌహిణేతి ౩

౧౯ రేణూనాం - వైశ్వామిత్రగాధినరైణవేతి ౩

౨౦ వేణూనాం - వైశ్వామిత్ర గాధిన రైణవేతి ౩

౨౧ జహ్నూనాం - వైశ్వామిత్ర శాలంకాయన కౌశికేతి ౩

౨౨ ఆశ్మరథ్యానాం - వైశ్వామిత్ర ఆశ్మరథ్య వాధూలేతి ౩
౨౩ ఉదవేణూనాం - వైశ్వామిత్రగాధినవైణవేతి ౩

సప్తదశబోధాయనోక్తాః - షడాశ్వలాయనోక్తాఃమూత్సైవ
ఏషాంవిశ్వామిత్రాణా మవివాహః

అథకశ్యపగణః.

౧- ౧ నిధ్రువాణాం - కాశ్యప ఆవత్సార నైధ్రువేతి ౩

౨- ౨ కశ్యపానాం - కాశ్యప ఆవత్సార అసితేతి ౩
౩- ౩ రేభాణాం - కాశ్యపావత్సారరైభ్యేతి ౩

౪- ౪ శండిలానాం - కాశ్యపశాండిల్యేతి ౨

౫ కాశ్యపదేవలేతి ౨
౬ కాశ్యపాసితేతి ౨

౭. శాండిలాసితదేవలేతి ౩

౮. కాశ్యపఅసిత దేవలేతివా ౩

౯. దేవలాసితేతివా ౨

ఏషాంకశ్యపానామవివాహః.

౫— కాశ్యపేషు లౌగాక్షీణాంతు

౧. కాశ్యపావత్సారవాసిష్ఠేతి ౩

౨. కాశ్యపావత్సారాసితేతివా ౩
ఏతేద్విగోత్రాః అహర్వసిష్ఠాః - నక్తంకశ్యపాః
ఏషాంవసిష్ఠైఃకాశ్యపైశ్చ అవివాహః॥

అథ వసిష్ఠగణే.

౧-౧. వసిష్ఠానాం - వాసిష్ఠ ఇంద్రప్రమద ఆభరద్వస్వేతి ౩
౨. వాసిష్ఠేత్యేకోవా ౧
౨- ౩ కుండినానాం- వాసిష్ఠమైత్రావరుణ కౌండిన్యేతి ౩
౩- ౪ ఉపమన్యూనాం - వాసిష్ఠఇంద్రప్రమద ఆభరద్వస్వేతి ౩

౫ వాసిష్ఠాభరద్వస్వింద్ర ప్రమదేతి ౩
౪- ౬ పరాశరాణాం - వాసిష్ఠశాక్త్య పారాశర్యేతి ౩
౫- ౭ జాతూకర్ణ్యానాం - వాసిష్ఠ అత్రిజాతూకర్ణ్యేతి ౩
వాసిష్ఠానాంసర్వేషామవివాహః ౧
జాతూకర్ణ్యానాంతు వాసిష్ఠైః అత్రిభిశ్చఅవివాహః

ద్విగోత్రైక్యాత్

అథాగస్త్యగణే.

౧-౧ ఇధ్మవాహానాం-అగస్త్యదార్ఢ్యచ్యుతేధ్మవాహేతి ౩
౨ అగస్త్యేత్యేకోవా ౧

౨– ౩ సోమవాహానాం - ఆగస్త్యదార్ఢ్యచ్యుత సోమవాహేతి ౩

౩– ౪ సాంభవాహానాం - ఆగస్త్యదార్ఢ్యచ్యుతసాంభవాహేతి ౩

౪– ౫ యజ్ఞవాహానాం - ఆగస్త్యదార్ఢ్యచ్యుత యజ్ఞవాహేతి ౩

౬ సారవాహానాం - ఆగస్త్యదార్ఢ్యచ్యుత సారవాహేతి ౩

౭ దర్భవాహానాం - ఆగస్త్యదార్ఢ్యచ్యుత దర్భవాహేతి ౩

౮ అగస్తీనాం - ఆగస్త్య మాహేంద్ర మాయోభువేతి ౩

౯ పూర్ణమాసానాం - ఆగస్త్యపౌర్ణమాస పారణేతి ౩

౧౦ హిమోదకానాం - ఆగస్త్యహైమచర్చిహైమోదకేతి ౩

౧౧ పాణికానాం - ఆగస్త్య పైనాయకపాణికేతి ౩

అగస్తీనాం సర్వేషామవివాహః సారవాహాదయః క్వచిత్ ॥

అథద్విగోత్రాః.

౧ శౌంగానాం శైశిరీణాంచ - ఆంగిరస బార్హస్పత్యభారద్వాజ కాత్యఆక్షీలేతి ౫

౨ ఆంగిరసబార్హస్పత్యభారద్వాజ శౌంగశైశిరేతి ౫

౩ ఆంగిరస కాత్యఆక్షీలేతి ౩

ఏషాంభరద్వాజైః విశ్వామిత్రైశ్చ వివాహః॥

౧ కపిలానాం - కతానాం - సంకృతిపూతిమాషాదీనాంచ ఆంగిరస గౌరవీతసాంకృత్యేతి ౩

౨ శాక్త్యగౌరవీతసాంకృత్యేతి ౩

ఏషాం స్వగణస్థైః వసిష్ఠైః శౌంగశైశిరైః లౌగాక్షిభిశ్చ వివాహః గణత్రయైక్యాత్.

౧ లౌగాక్షీణాం - వసిష్ఠైః కశ్యపైశ్చ వివాహః ఇతి కేచిత్ ౩

౧ దేవరాతస్యజామదగ్న్యైః విశ్వామిత్రైశ్చ వివాహ ఇతి కేచిత్ ౩

౧ దేవరాతౌద్వా ఏకోజామదగ్న్యైః నభవతి కింతు ఆంగిరసః తస్మాత్ దేవరాతస్య జామదగ్న్యైన వివాహోభవత్యేవ - భార్గవస్య దేవరాతస్యచ భార్గవైర వివాహః

౧ ధనంజయానాం విశ్వామిత్రైరత్రిభిశ్చవివాహః

౧ జాతుకర్ణ్యానాం వసిష్ఠైరత్రిభిశ్చవివాహః॥

స్మృత్యర్థసారే - కపిగర్గభారద్వాజాః మిథో రాష్ట్రాయణా ద్విజాః । నోద్వహేయుస్సగోత్రత్వాత్ప్రవరైక్యాచ్చకుత్రచిత్॥

నిర్ణయసింధౌ- యద్యపి ప్రవరమంజర్యామిదముక్తం-తథాపి- భృగ్వంగిరోగణేషుతు తథావివాహోభవత్యేవా - బహ్వృచపరిశిష్టే బోధాయనేన భృగ్వంగిరోగణయోఃవ్యావర్తితత్వాత్. చతుర్వింశతి మతే భృగువచనేన తత్తత్పార్య క్రమాగతదేశ కులాచారాణామనుసర్తవ్యత్వ విధానాత్ ॥ సర్వత్రవ్యవస్థాపకవచనంతు - పంచానాంత్రిషు సామాన్యాదిత్యాది.

ఊనపంచాశదేవైషాంప్రవరాఋషిదర్శనాత్ ॥

గోత్రాణాంతు సహస్రాణి ప్రయుతాన్యర్బుదానిచ॥

భృగుః ౫.

జమదగ్నిః.	వీతహవ్యః.	గృత్సమదః.	వాధ్ర్యశ్వః.	వైన్యః.
జమదగ్నిః	వీతహవ్యః	గృత్సమదః	వాధ్ర్యశ్వః	వైన్యః
వత్సః	ఆయాస్యః	శౌనః	మిత్రయవః	పార్థః
శ్రీవత్సః	మానః	౨	౨	౨
చ్యవనః	లోకః			
ఆప్నవానః	వాధూళః			
ఔర్వః	సావేదః			
సావర్ణిః	౬			
జీవంతిః				
దేవరాతః				
ఈశాయనః				
జాబాలిః				
వీరః				
హిత్యవటః				
మండుః				
ప్రాచీనయోగ్యః				
ఆర్ష్టిషేణః				
అనూపకః				
౧౭.				

౭ భృగవః	౫ వసిష్ఠాః	౧ తతాః	౧ దేవరాతః
3 ఆంగీరసః	౪ అగస్త్యాః	౧ సంకృతయః	౧ ధనంజయాః
౪ అత్రియః	౧ శౌంగాః	౧ పూతిమాషాః	౧ జాతుకర్ణ్యాః
౧౦ విశ్వామిత్రాః	౧ శైశిరిణః	౧ లౌగాక్షయః	౪౮.
౫ కశ్యపాః	౧ కపిలాః	౧ దేవరాతః	

అత్రిః	విశ్వామిత్రః౧	కశ్యపః ౧	వసిష్ఠః౧	అగస్త్యః౧
అత్రిః	విశ్వామిత్రః	కశ్యపః	వసిష్ఠః	అగస్త్యః
అత్రిః	విశ్వామిత్రః	కశ్యపః	వసిష్ఠః	అగస్త్యః
అనేనసః	దేవరాతః	రేభః	ఇంద్రప్రమదః	పార్థశ్చ
శావాశ్వః	మనుః	రైభః	ఆభరద్వసుః	చ్యుతః
వామరథ్యః	తంతుః	శాండిల్యః	సంకృతిః	ఇద్మ
గవిష్ఠరః	ఔలవః	దేవలః	కౌండిన్య	వాహః
ధనంజయః	వాలవః	అసితః	పూతిమాషః	
సుమంగళః	చకితః	సంకృతిః	గౌరవీతః	
	ఉలూకః	పూతిమాషః	పరాశరః	
అతిథిః	యాజ్ఞవల్క్యః	అవత్సారః	మైత్రావరుణః	
బీజవాపీ	ఔదలః	నైధ్రువః ౯	శక్తిః	
౯	బృహదగ్నిః	దేవశ్రవాః	ఉపమన్యుః	
	కులబీజః	ధనంజయః	౧౧	
	శలలిః	సూనుః		
	బభ్రిః	పనసః		
	లోహితః	ధూమ్రః		
	శాలంకాయనః	జరరః		
	పారీత్యః	హావ్యకః		
	కామకాయనః	సాలవాః		
	పూరణః	శృంగాః		
	శాలావతః	కతాః		
	అగ్నిదైవత్యః	శైశిరాః		
	శ్రౌమతిః	అఘమర్షణాః		
	కౌశికః	౩౮		
	అష్టకః			
	ఆజ్యః			
	మధుచ్ఛందః			

అంగిరాః ౮.

గౌతమః	భరద్వాజః	కపిః	హరితః	కణ్వః	విరూపః	మౌద్గల్యః	విష్ణువృద్ధః
గౌతమః	భరద్వాజః	కపిః	హరితః	కణ్వః	విరూపః	మౌద్గల్యః	విష్ణువృద్ధః
ఆయాస్యః	ఋక్	అమహాత్	యవనాశ్వః	అజామీ	అష్టాదంష్ట్రిః	త్రతుః	పౌరుకుత్స్యః
ఔతథ్యః	అగ్నిః	అహౌయ్యః	మాంధాతా	షః ౨	పృషదశ్వః	భ్రామ్యశ్వః	త్రసదశ్వః
ఔశిజః	వైశ్యః	౩	కౌత్సః		రథీతరః	౩	శరః
కాక్షీవాందనః	ఉపాజ్గాయనిః		అంబరీషః		౪		మర్షణః
బృహదుక్థః	శిశిరః		దర్భపింగః				భద్రణః
వామదేవః	శృంగః		శంఖః				బాదరాయణః
౭	ఋక్షః		భీమః				సాత్యకామః
	వాందనః		౮				విరూపః
	బృహస్పతిః						గవిః
	సర్వః						సాత్యకిః
	స్తంబః						అరుణిః.
	కపిః						నితుండిః
	మాతః						౧౩
	వచసః						
	గార్గ్యః						
	శైన్యః						
	౧౭						

శ్రీగురుభ్యోనమః.

ప్రవరాన్వ్యాఖ్యాస్యామ ఆర్షేయంవృణీతేబంధోరేవనైత్యథో సన్తత్యా ఇతి విజ్ఞాయతే న దేవైర్నమనుష్యైరార్షేయంవృణీత ఋషిభిరేవార్షేయం వృణీతఇతి విజ్ఞాయత ఆర్షేయమన్వాచష్ట ఋషీణాంహి దేవాః పురుషమనుబుధ్యంత ఇతి విజ్ఞాయతేయోవాస్య స్సన్నథాన్యస్యార్షేయేణ ప్రవృణీతేసవా అస్యతదృషిరిష్టం వీతం వృంక్తఇతి విజ్ఞాయతేత్రీన్వృణీతే మన్త్రకృతో వృణీతేయథర్షి మంత్రకృతో వృణీతఇతి విజ్ఞాయతేత్రైకేషామేవకంవృణీతేద్వౌవృణీతేత్రీన్వృణీతేనచతురో వృణీతేనపంచాతి ప్రవృణీతఇతి విజ్ఞాయత ఇత ఊర్ధ్వానధ్వర్యుర్వృణీతేముతోర్వాచోహోతేతి విజ్ఞాయతే పురోహితస్య ప్రవరేణరాజా ప్రవృణీతఇతి విజ్ఞాయతే భృగూణామేవాగ్రే వ్యాఖ్యాస్యామో జామదగ్న్యావత్సాస్తేషాం పంచార్షేయో భార్గవచ్యావనాప్నవానౌర్వజామదగ్న్యేతి జమదగ్నివదూర్వవదప్నవానవచ్చ్యవనవద్భృగువదితి త్ర్యార్షేయముహైకే భార్గవౌర్వజామదగ్న్యేతి జమదగ్నివదూర్వవద్భృగువదిత్యేషఏవావికృతస్సార్ష్టిషేణజీవంతి జాబాల్యైతిశాయన వైరోహిత్యావట మండూపాచీనయోగ్యానామథార్ష్టిషేణానాం పంచార్షేయో భార్గవచ్యావనాప్నవానార్ష్టిషేణానూపేత్యనూపవదర్ష్టిషేణవదప్నవానవచ్చ్యవనవద్భృగువదితిత్ర్యార్షేయముహైకే భార్గవార్ష్టిషేణానూపేత్యనూపవదర్ష్టిషేణవద్భృగువదితి ॥ ౧ ॥

అథ వైతహవ్యా యాస్కావాధూల మౌనమౌకాస్తేషాం త్ర్యార్షేయోభార్గవ వైతహవ్యసావేదసేతిస వేదోవద్వీతహవ్యవద్భృగువదిత్యథగాత్సమదాశ్శునకాస్తేషామేకార్షేయోగాత్సమదేతిహోతాగృత్సమదవదిత్యధ్వర్యురథవాధ్ర్యశ్వామిత్రయువాస్తేషామేకార్షేయోవాధ్ర్యశ్వేతి హోతావృధ్ర్యశ్వవదిత్యధ్వర్యురథవైన్యాః పార్థాస్తేషాం త్ర్యార్షేయోభార్గవవైన్యపార్థేతి పృథువద్వేనవద్భృగువదితీమే భృగవోవ్యాఖ్యాతా అథాతోంగిరసాయాస్యా గౌతమాస్తేషాం త్ర్యార్షేయ ఆంగిరసాయాస్య గౌతమేతి గోతమవదయాస్య

వదంగిరోవదిత్య థౌచథ్యాగౌతమా స్తేషాం త్ర్యార్షేయ ఆంగిరసౌచ
థ్యగౌతమేతి గౌతమవదుచథ్యవ దంగిరోవదిత్యథౌ శిజాగౌతమా స్తే
షాం త్ర్యార్షేయ ఆంగిరసౌశిజ కాక్షీవదితి కక్షీవద్వదుశిజవ దంగిరో
వదిత్యథ వామదేవాః గౌతమా స్తేషాం త్ర్యార్షేయ ఆంగిరసవామ
దేవ బార్హదుక్థేతి బృహదుక్థవద్వామదేవ వదంగిరోవదిత్యథ భర
ద్వాజానాం త్ర్యార్షేయ ఆంగిరసబార్హస్పత్య భారద్వాజేతి భరద్వా
జవద్బృహస్పతి వదంగిరోవదిత్యేష ఏవావికృతః ॥ ౨ ॥

కుశాగ్నివైశ్యోర్జ్జాయనానాం సర్వేషాంచ స్తంబ స్తంభ శబ్దానా
మథర్ద్వైవ ముహ్యాయణానాం కులానాంయథా శుంగాశ్శైశిరయో
ర్భరద్వాజాశ్శుంగాః కతాశ్శైశిరయ స్తేషాం పంచార్షేయ ఆంగిరస
బార్హస్పత్య భారద్వాజ కాత్యాక్షీలేత్యలవత్క. తవద్భరద్వాజ
వద్బృహస్పతి వదంగిరోవదితి త్ర్యార్షేయముహైక ఆంగిరస కాత్యా
క్షీలేత్యక్షీలవత్కతవదంగిరో వదిత్య థర్షేణానాం పంచార్షేయ
ఆంగిరస బార్హస్పత్య భారద్వాజ వాందనమాతవచసేతి మతవచోవ
ద్వందన వద్భరద్వాజవద్బృహస్పతి వదంగిరోవదిత్యథ గర్గాణాంత్ర్యా
ర్షేయ ఆంగిరస గార్గ్య శైన్యేతి శినివద్గర్గవదంగిరోవదితి భార
ద్వాజము హైక ఆంగిరసస్థానే భారద్వాజగార్గ్య శైన్యేతి శినివద్గర్గ
వద్భరద్వాజవదిత్యథ కపిలానాం త్ర్యార్షేయ ఆంగిరసామహై
యౌరుక్షయ్యేత్యురుక్షయ్య వదమహైయ్య వదంగిరోవదిత్యథ హరితా
నాం త్ర్యార్షేయ ఆంగిరసాంబరీష యౌవనాశ్వేతి యువనాశ్వ వదం
బరీష వదంగిరో వదితి మాన్ధాతారముహైక ఆంగిరసస్థానే మాన్ధా
త్రాంబరీష యౌవనాశ్వేతి యువనాశ్వవదంబరీషవన్మాంధాతృవదతి ॥ ౩

అథకుత్సానాంత్ర్యార్షేయ ఆంగిరసమాన్ధాత్రకౌత్సేతికుత్స
వన్మాంధాతృవదంగిరోవదిత్యథాజమీఢాః కణ్వా స్తేషాం త్ర్యార్షేయ
ఆంగిరసాజమీఢకాణ్వేతి కణ్వవదజమీఢవదంగిరోవదిత్యథ విరూపార
థీతరా స్తేషాంత్ర్యార్షేయ ఆంగిరస వైరూపార్షదశ్వేతిపృషదశ్వ
వద్విరూపవదం గిరోవదిత్యష్టాదంష్ట్రముహైక ఆంగిరసస్థానే అష్టా
దంష్ట్రవైరూప పార్షదశ్వేతిపృషదశ్వ వద్విరూపవదష్టా దంష్ట్రవది
త్యథముద్గలానాంత్ర్యార్షేయఆంగిరసభార్మ్యశ్వమౌద్గల్యేతి ముద్గలభా

ర్మ్యశ్వవదంగిరోవదితి త్ర్యక్షుముహైక ఆంగిరసస్థానే తార్క్ష్యభార్మ్య
శ్వమౌద్గల్యేతిముద్గలవద్భార్మ్యశ్వ వత్త్ర్యక్షువదిత్యథ విష్ణువృద్ధానాం
త్ర్యార్షేయ ఆంగిరసపౌరుకుత్స్యత్రాసదస్యేతిత్రసదస్యు వత్పురుకుత్స
వదంగిరోవదిత్యేష ఏవావికృతశ్శర మర్షణ భద్రణ మంద్రిణ బాద
రాయణౌపమిత్యౌపగవిసాత్యకిసాత్యకామ్యారుణినిత్యుందినానాముధా
త్రిణాంత్ర్యార్షేయ ఆత్రేయార్చనానసశ్యావాశ్వేతిశ్యా వాశ్వవద
ర్చనానసవదత్రివదిత్యథగవిష్ఠిరాణాంత్ర్యార్షేయ ఆత్రేయార్చ
నానసగావిష్ఠిరేతిగవిష్ఠిరవదర్చనానస వదత్రివదిత్యథ ధనంజయా
నాం త్ర్యార్షేయ ఆత్రేయార్చనానసధానంజయేతిధనంజయ వదర్చ
నానసవదత్రివదిత్యథా త్రిధ్యానాంత్ర్యార్షేయ ఆత్రేయార్చనాన
సాతిథ్యేత్యతిథివదర్చనానసవదత్రి వదిత్యేష ఏవావికృతో వామరథ్య
సౌమంగల బీజవాపినాం॥ ౪ ॥

అథ విశ్వామిత్రాణాం దేవరాతాశ్చకితమనుతంతౌలకి బాలకి
యాజ్ఞవల్క్య-లూకాబృహదగ్ని బభ్రుశాలలిశాలావతశాలం కాయన
కాలబవా స్తేషాంత్ర్యార్షేయో వైశ్వామిత్ర దైవరాతౌ దవేత్యుదల
ద్దేవరాతవద్విశ్వామిత్రవదిత్యథద్రౌమత కామకాయనానాంత్ర్యార్షే
యో వైశ్వామిత్ర దైవశ్రవసదైవ తరసేతి దేవతరస వద్దేవశ్రవో
వద్విశ్వామిత్ర వదిత్యజానాం త్ర్యార్షేయో వైశ్వామిత్రమాధుచ్ఛంద
సాజ్యేత్యజ్యవన్మధుచ్ఛందోవద్విశ్వామిత్ర వదిత్యథ మాధుచ్ఛందసా
ఏవధానంజయా స్తేషాం త్ర్యార్షేయో వైశ్వామిత్ర మాధుచ్ఛందసధా
నంజయేతి ధనంజయ వన్మధుచ్ఛందోవద్విశ్వామిత్రవదిత్యథాష్టకాలో
హితా స్తేషాంద్వ్యార్షేయో వైశ్వామిత్రాష్టకేత్యష్టకవద్విశ్వామిత్ర
వదివత్యథపూరణాః పరిధాపయ న్త్య స్తేషాం ద్వ్యార్షేయో వైశ్వామి
త్ర పౌరణేతి పూరణద్విశ్వామిత్ర వదిత్యథ కతానాంత్ర్యార్షేయో
వైశ్వామిత్ర కాత్యాక్షీలేత్యక్షీలవత్కతవద్విశ్వామిత్రవ దిత్యథాఘ
మర్షణాః కుశికా స్తేషాం త్ర్యార్షేయో వైశ్వామిత్రాఘమర్షణ కౌశి
కేతి కుశికవదఘమర్షణవ ద్విశ్వామిత్రవదిత్యథకశ్యపానాం త్ర్యార్షే

యః కాశ్యపావత్సార నైధ్రువేతి నిధ్రువవదవత్సారవత్కశ్యపవదిత్యథ రేభాణాం త్ర్యార్షేయః కాశ్యపావత్సారరైభేతి రేభవదవత్సారవత్కశ్యపవదితి ॥ ౫ ॥

అథ శణ్డిలానాం ద్వ్యార్షేయో దైవలాసి తేత్యసితవద్దేవలవదితి త్ర్యార్షేయ మున్హైకే కాశ్యప దైవలాసి తేత్యసితవద్దేవలవత్కశ్యప వదితి ద్వ్యార్షేయాస్త్వేవం న్యాయే నైకార్షేయా వాసిష్ఠా అన్యత్రి పరాశరేభ్యో వాసిష్ఠేతి హోతావసిష్ఠవదిత్యధ్వర్యు స్త్ర్యార్షేయ మున్హైకే వాసిష్ఠేంద్ర ప్రమద భారద్వసూఇతి భరద్వసూవదింద్రప్రమదవద్వసిష్ఠవదిత్యథ పరాశరాణాం త్ర్యార్షేయో వాసిష్ఠశాక్త్య పారాశర్యేతి పరాశర వచ్ఛక్తివద్వసిష్ఠవదిత్యథకుణ్డినానాం త్ర్యార్షేయో వాసిష్ఠ మైత్రావరుణ కౌండిన్యేతి కుణ్డినవన్మిత్రావరుణ వద్వసిష్ఠ వదిత్యథసంకృతిపూతి మాషాణాం త్ర్యార్షేయశ్శాక్త్య సాంకృత్య గౌరివీతేతి గురువీతవత్సంకృతి వచ్ఛక్తివదిత్యథాగస్త్యానామేకార్షేయ అగస్త్యేతి హోతాగస్త్యవదిత్య ధ్వర్యుస్త్ర్యార్షేయ మున్హైక అగస్త్యదార్ఢ్యచ్యుతైధ్మవాహేతీధ్మవాహ వద్దృఢచ్యుతి వదగస్త్య వదిత్యథ క్షత్రియాణాం యద్యుహాసాత్మీణం ప్రవృణీరన్నేక ఏవైషాం ప్రవరో మానవైడా పౌరూరవసేతి పురూరవోవదిడావన్మనువదిత్యథయేషా మూంహోమ స్త్రికృతోనస్స్యస్స పురోహితప్రవరాస్తె ప్రవృణీరన్నథయేషాంస్యుర పురోహిత ప్రవరాస్తె సపురోహిత ప్రవరాస్తె ప్రవరాస్త్వేవం న్యాయేనైకార్షేయా విశోవాత్సప్రతిహోతావత్స ప్రవదిత్యధ్వర్యుర్వ్వరథాసం ప్రజ్ఞాత బంధురాచార్యాముష్యాయణ మనుప్రబ్రివీతాచార్యప్రవరం ప్రవృణీతాథహా తాణ్డిన ఏకార్షేయం సార్వవర్ణికం సమామనంతి మానవేతి హోతామనువదిత్య ధ్వర్యుర్మానవ్యోహి ప్రజాఇతిహి బ్రాహ్మణమితిహి బ్రాహ్మణమ్॥ ౬ ॥

ఇత్యాపస్తంబ ప్రవరఖణ్డస్సమాప్తః.

సంక్షేపముగా గోత్రనిర్ణయము వ్రాయఁబడును.

అందు (గోత్రలక్షణము) విశ్వామిత్రో జామదగ్ని ర్భరద్వాజోథగౌతమః। అత్రిర్వసిష్ఠఃకశ్యపః ఇత్యేతేసప్తర్షయః॥ అనఁగా నీయేడుగురును నగస్త్యునితో నెనమండ్రును వీరి సంతతియును ఆయా ఋషిగోత్రమనఁబడును. అయినను వీరిలో భృగువును ఆంగీరసుండును లెక్కింపఁబడనందున, కేవల భార్గవులైన యాష్కి షేనుఁడు మొదలగు వారియందును కేవలాంగీరసులయిన హరితాదులందును నీగోత్ర లక్షణము పట్టదుకాని ప్రవరైక్యమగుటచేతనే వివాహము కూడదని చెప్పవచ్చును. విచారింపఁగా ,, గోత్రాణాంతు సహస్రాణి ప్రయుతాన్యర్బుదానిచ,, యనినట్లు గోత్రము లనంతములుగనున్నవి. అయినను వానితరగతులు నలువదితొమ్మిదే కానఁబడుచున్నవి. ఎట్లనిన అట్టి భేదములకు జ్ఞాపకమైన ప్రవరభేదములన్నియె గోచరమగుచున్నవి. ప్రవరలక్షణమేమనిన గోత్రవంశప్రవర్తకులయిన ఋషులకు భేదము జూపెడు ఋషివిశేషులు ప్రవరులని సంక్షేపముగఁ దెలియునది. కనుక సమానగోత్రత్వము సమానప్రవరత్వమును వేఱువేఱుగ వివాహ ప్రతిబంధకములని తెలియునది. అందు ప్రవరసామ్యము రెండువిధములు ఏకప్రవరసామ్యము ద్విప్రవరసామ్యములని అందు భృగ్వాంగీరస గణములుతప్ప నితరగణములం దనేక ప్రవరసామ్యము కూడ వివాహ ప్రతిబంధకము- కేవల భృగుగణమందును గేవలాంగీరస గణమందును నేక ప్రవరసామ్యము వివాహమునకు ప్రతిబంధకము కాదు. మఱి యేమనిన త్రిప్రవర గణములందు ద్విప్రవరసామ్యమును పంచప్రవరలందు ద్విత్రిప్రవర సామ్యమును వివాహబాధకము- ఇందుకు ప్రమాణము. ,, పంచానాంత్రిషు సామాన్యాదవివాహస్త్రిషుద్వయోః। భృగ్వంగిరోగణేష్వేవం శేషేష్వేకోపివారయేత్ ॥,,

అని అనఁగా కేవల భృగ్వంగిరో గణములు తప్ప తక్కిన గణములందొక ప్రవరఋషి సామ్యమున్నను వివాహము గూడదని జామదగ్న్య భృగుగణములందును గౌతమాంగిరోగణములందును భారద్వాజాంగీరసులందును నేకప్రవరసామ్యమున్నను ప్రవరసామ్యమేమియు లేకున్నను, సగోత్రత్వమునుబట్టియే వివాహనిషేధము- ఇఁక గోత్రములకు ప్రవరలకు గణన చేయఁబడును. భృగుగణములేడు, అంగిరోగణములు పదునేడు, అత్రిగణములు నాలుగు, విశ్వామిత్రగణములు పది, కశ్యపగణములు మూఁడు, వసిష్ఠగణములు నాలుగు. అగస్త్యగణములు నాలుగు, ఇట్లన్నియు గలిసి నలువది తొమ్మిది. అయినను సకల గ్రంథసమ్మతి సంగ్రహముచేత నధిక గణము లక్కడక్కడ నిరూపింపఁ బడియుండెను. భృగు గణములేడు. ఏవనిన వత్సులు, విదులును, (ఈరెండు గణములు జామదగ్న్యగణములలోఁ గూడఁజేరును.) ఆర్ష్టిషేణులు, ఆయస్కులు, మిత్రయువులు, వైన్యులు, శునకులు, నీయైదును కేవల భృగుగణములు. వెరసి యేడు గణములు. అందు వత్సగణములో మార్కండేయులు, మాండూకేయులు, మొదలుగ నూటరెంటికి పైఁగా వత్సగోత్రభేదములున్నవి. వీనికి అయిదుగురు ప్రవరఋషులు- భార్గవ - చ్యావన- ఆప్నవాన- ఔర్వ- జామదగ్న్య అని- భార్గవ- ఔర్వ- జామదగ్న్య - అని ముగ్గురైన నుండవచ్చును. భార్గవ - చ్యావన - ఆప్నవాన - యని ముగ్గురైన నుండవచ్చును. ఇఁక విదులలో శైలులు అవటులునని ౨౦ కి పైగా విదగోత్ర భేదములు వీనికి నైదుగురు ప్రవరులు- భార్గవ - చ్యావన ఆప్నవాన - ఔర్వ- వైద - యని. భార్గవ - ఔర్వ- జామదగ్న్య యని ముగ్గురైన నుండవచ్చును. ఇఁక నార్ష్టిషేణులు-నైరృతులు గ్రామాయణులు - మొదలుగ నిరువదికి పైగా నార్ష్టిషేణ గోత్ర

ములున్నవి. వీనికి భార్గవ - చ్యావన - ఆప్నవాన - ఆర్ష్టిషేణ- అనూప - యని యైదుగురు ప్రవరఋషులు. భార్గవ - ఆర్ష్టిషేణ అనూప యని ముగ్గురైన నుండవచ్చును. ఈ మూఁడు గోత్రముల వారనఁగ, వత్స - విద - ఆర్ష్టిషేణులకు - పరస్పరము వివాహ కూడదు. ఇద్దఱు ముగ్గురు ప్రవరఋషులు కలిసియున్నారు. మొదటి రెండు గణములవారును జామదగ్న్యులగుటచే సగోత్రత్వముగూడదు. విచారించిన యెడల ద్విప్రవరార్ష్టిషేణులకు వత్సవిదులతో ద్విప్రవర సామ్యము లేదు. జామదగ్న్యత్వము లేదు. కనుక సగోత్రత్వమును లేదు. అయినను పంచప్రవరగతమైన ద్విప్రవరసామ్యమె వీరికి వివాహ ప్రతిబంధకము గావచ్చును. ఇట్లు ముందును గ్రహించునది. వాత్స్యలకు భార్గవ - చ్యావన - ఆప్నవాన యని ముగ్గురు, వత్సపురోధసునకు భార్గవ - చ్యావన - ఆప్నవాన - వాత్స - పౌరోధస - యని యైదుగురు బైజవనైమథితులకు - భార్గవ - చ్యావన ఆప్నవాన - బైజవనైమథిత- యని యైదుగురు. (ఈ మూఁడుగోత్రములు క్వచిత్తుగానున్నవి.) వీనిలో పరస్పరమును, మీఁదఁజెప్పినవత్స విదార్ష్టిషేణులు ముగ్గురితోను వివాహముగూడదు. ఏమనిన త్రిప్రవరసామ్యమున్నది. ఇఁక ఆయాస్కులు - మానులు - మూకులు- మొదలుగా నేబదిమూఁడిటికంటె నధికముగా ఆయాస్క గోత్ర భేదములు దీనికి - భార్గవ - వైతహవ్య - సావేదస యని మువ్వురు ప్రవరులు. ఇఁక మిత్రియువులు వైష్ట్యాయనులు సాపిండినులు మొదలుగ ముప్పది కెక్కువ మిత్రయువులు వారికి భార్గవ - వాధ్ర్యశ్వదివోదాస యని మువ్వురు ప్రవరులు. భార్గవ - చ్యావన - దైవోదాస యని యైన నుంచవచ్చును. వాధ్ర్యశ్వయని యొక ఋషి యైన నుండును. ఇఁక వైన్యులు - పార్థులు - బాష్కలులు - శ్యైనులునని మూఁడు

గణములే వీరికి భార్గవ - వైన్య - పార్థ - యని మువ్వు ప్రవరులు ఇఁక శునకులు- గార్త్సమదులు- యజ్ఞపతులునని మొదలుగ బదునేడిటికంటె నధికముగ శునకగోత్రభేదములు. వీనికి శౌనకయని యైనను గార్త్సమదయని యైన నొకఁడే ప్రవరఋషి. కొన్నిటికి భార్గవ- గార్త్సమదయని యిద్దరైన నుండుదురు. భార్గవ- శౌనహోత్ర గార్త్సమదయని మువ్వురైన నుండవచ్చును. ఆయాస్క-మిత్రయు వైన్యశునకులకు తమతమ గణములను విడచి పరస్పరమును మీఁదఁ జెప్పిన జామదగ్న్యవత్సాదులతోఁడను వివాహము కావచ్చును. ఏకప్రవర సామ్యమున్నను ద్విత్రి ప్రవరసామ్యము లేకుండుటచేత నిషేధము లేదు. భృగుగణములం డేక ప్రవరసామ్యము బాధకముగాదని మీఁదఁ జెప్పఁబడినది. జామదగ్న్యులగుటచే సగోత్రిత్వము గూఁడ లేదు. మిత్రయువులకుమాత్ర మొకపక్షమందు ద్విప్రవరసామ్యము న్నందున త్రిప్రవరులైన వత్సాదులతో వివాహముగూడదని కొందరు ఆ ప్రవరపక్షము గ్రహించువారికి వివాహము లేదందురు. పక్షాంతరము గ్రహించు మిత్రయువులకు వివాహముగూడునని యితరులచే గొన్నిఁటిలో రెండుగణము లధికముగ జెప్పఁబడినవి. అందు వేద విశ్వజ్యోతిషులకు భార్గవ - వేద - వైశ్వజ్యోతిషయని ముగ్గురు ప్రవరులు శారర మాఠరులకు భార్గవ - శారర మాఠర యని ముగ్గురు. ఈ రెండు గణములకుఁ బరస్పరమును మీఁదఁజెప్పిన యందఱితోను వివాహముగూడదు. ఇట్లేడు భృగుగణములు నిరూపింపఁబడినవి.

ఇఁక నాంగీరసుఁడు.

వారు మూఁడువిధములు. గౌతములు- భారద్వాజులు - కేవలులు నని అందు గౌతమాంగిరసులు పదిగణములు ఆయాస్యులు- శారద్వతులు - కౌమండులు - దీర్ఘతమసులు - కరేణుపాలులు-

వామదేవులు - ఔశనసులు - రాహూగణులు - సోమరాజకులు- బృహదుక్థులునని అంధాయాస్యులు శ్రౌణివేథులు - మూఢరథులు మొదలుగా బదునెనిమిదికంటె నధికముగను ఆయాస్యగోత్రభేదములు వానికి ఆంగీరస - ఆయాస్య - గౌతమయని ముగ్గురు ప్రవరఋషులు ఇఁక శారద్వతులు - అభిజితులు - రౌహిణ్యులు మొదలుగ డెబ్బదికంటె నధికముగ శారద్వత గోత్రభేదములున్నవి, వానికి ఆంగీరస- గౌతమ - శారద్వత యని ముగ్గురు ప్రవరులు.

ఇఁక కౌమండులు.

కౌమండులు - మామంథరేషణులు - మాసురాక్షులునని మొదలుగ పదింటి కధికముగ కౌమండ గోత్రభేదములు వానికి ఆంగీరస - ఔచథ్య - కాక్షీవంత - గౌతమ - కౌమాండయని యైదుగురు ప్రవరులు. ఆంగీరస - ఔచథ్య - గౌతమ - ఔశిజ- కాక్షీవంత- యనియు గలదు. ఆంగీరస ఆయాస్య - ఔశిజ - గౌతమ - కాక్షీవంత యనియైన నుండును. ఆంగీరస - ఔశిజ - కాక్షీవంత యని ముగ్గురైన నుండుదురు. ఆంగీరస - ఔచథ్య - కాక్షీవంతయని యైనను - ఔచథ్య - గౌతమ - కౌమండయని యైన నుండుదురు.

ఇఁక దీర్ఘతమసులు.

గౌతములు - వారికి ఆంగీరస - ఔచథ్య కాక్షీవంత గౌతమ దీర్ఘతమసయని యైదుగురు ప్రవరులు. ఆంగీరస -ఔచథ్య - దీర్ఘతమసయని ముగ్గురైన నుండుదురు.

కరేణుపాలులు.

వాస్తవ్యులు - శ్వేతయులు - మొదలుగ నేడిటికంటె నధికముగ గరేణుపాల గోత్రభేదములు వానికి ఆంగీరస గౌతమ - కరేణుపాలయని ముగ్గురు ప్రవరులు. ఇఁక వామదేవులకు ఆంగీరస వామదేవ - గౌతమయని ముగ్గురు ప్రవరులు. ఆంగీరస - వామదేవ- బార్హదుక్థ యని యైన నుండవచ్చును.

ఇఁక ఔశనసులు.

దిశ్యులు - ప్రశస్తులునని మొదలుగ తొమ్మిదికంటె నధికముగ - ఔనసగోత్రభేదములు. వానికి ఆంగీరస - గౌతమ - ఔశనస యని ముగ్గురు ప్రవరులు. రాహూగణుల కాంగీరస రాహూగణ గౌతమ యని ముగ్గురు ప్రవరులు. సోమరాజకులకు నాంగిరస సోమరాజక గౌతమయని ముగ్గురు ప్రవరులు. బృహదుక్థులకు నాంగీరస- బార్హదుక్థ - గౌతమయని ముగ్గురు ప్రవరులు. ఇట్లు పదిగణముల గౌతములు. ఒకానొకచో మఱి రెండుగణము లధికముగనున్నవి- ఎట్లనిన ఉచథ్యుల కాంగీరస ఔచథ్య - గౌతమ యనియు రాఘువుల కాంగీరస - రాఘువ - గౌతమయనియు ముగ్గు రేసి ప్రవరులు ఇట్లు గౌతమ గణములకన్నిటికిఁ బరస్పర వివాహముగూడదు. ఏమనిన సగోత్రత్వమును, దఱుచుగా ద్విత్రి ప్రవరసామ్యమునున్నవి. ఇఁక నంగిరో గణమందు రెండవగణమైన భరద్వాజుఁడు - భారద్వాజులు గర్గులుఋక్షులు - కపులుకని వారు నాలుగువిధములవారు. అందు భారద్వాజులు - క్షౌమ్యాయణులు - దేవాశ్వులునని మొదలుగ నూట యిరువదికంటె నెక్కుడుగ భారద్వాజ గోత్రభేదములు. వానికి ఆంగీరస - బార్హస్పత్య - భారద్వాజ అని ముగ్గురు ప్రవరును. గర్గులు సాంభరాయణులు సజీనులు మొదలుగ నేబదికంటె నెక్కుడు గర్గగోత్ర భేదములున్నవి. వాని కాంగీరస - బార్హస్పత్య - భారద్వాజ - శైన్య గార్గ్యయని యైదుగురు ప్రవరులు. ఆంగీరస- శైన్య గార్గ్యయని ముగ్గురైనను - ఆంగీరస - గార్గ్య- శైన్యయనియైననుండవచ్చును. భారద్వాజ -గార్గ్య- శైన్యయని ముగ్గురైననుగావచ్చును. గర్గభేదులకు ఆంగీరస - తైత్తిర - కాపిభువయని ముగ్గురు ఋషులు రాక్షాయణులు - కపిలులు మొదలుగ తొమ్మిదికంటె అధికముగ ఋక్షగోత్రములు, వాని కాంగీరస - బార్హస్పత్య - భారద్వాజ

వాందన- మాతవచస యని యైదుగురు. ఆంగీరస - వాందన మాదవచస - యని ముగ్గురైనను ప్రవరులు.

ఇఁక కపులు.

స్వస్తితరులు - దండులు మొదలుగ నిరువదేనిటికంటె నధికముగ కపిగోత్ర భేదములున్నవి. వాని కాంగీరస - అమహాయ్య ఔరుక్షయ్యయని ముగ్గురు - ఆంగీరస - అమహ్యాయవ - ఔరుక్షవసయని యాశ్వలాయన పాఠము. మఱియు నాత్మభువులకు ఆంగీరస భారద్వాజ- బార్హస్పత్య - మంత్రవర - ఆత్మభువయని యైదుగురు ప్రవరులు. ఈ గణము - క్వచిత్తు - ఇట్టి భరద్వాజ గణములవారి కందఱకుఁ బరస్పరము వివాహముగూడదు సగోత్రత్వమును దఱుచుగ ద్విత్రి ప్రవరసామ్యమున్నది- ఋక్షగణ మందలి కపిలులకు విశ్వామిత్రులతోఁగూడ వివాహముగూడదు ఇట్లు భరద్వాజాంగీరసులు - ఇఁక కేవలాంగీరసులు వారాఱువిధములు ఎట్లనిన హరితులు కుత్సులు- కణ్వులు- రథీతరులు- విష్ణువృద్ధులు-ముద్గలులునని అందురు.

హరితులు

సౌభగులు - నయ్యగవులు - మొదలుగ నిరువది రెంటికంటె నధికముగ హరిత గోత్రభేదములున్నవి- వాని కాంగీరస - ఆంబరీష యౌవనాశ్వ యని ముగ్గురు ప్రవరులు- మొదట మాంధాతను పఠించుటయు గలదు-

కుత్సులకు

ఆంగీరస। మాంధాత - కౌత్సయన ప్రవరులు-

ఇఁక కణ్వులు.

ఔపమర్కటులు భాస్కరాయనులు నని మొదలుగా నిరువది యొకటికంటె నధికముగ కణ్వగోత్ర భేదములున్నవి. వాని కాంగీరస అజమీఢ- కాణ్వయని ముగ్గురుప్రవరులు. ఆంగీరస- ఘోర - కాణ్వ యనియుం గలదు.

ఇఁకరథీతరులు.

హస్తిదులు - నైతిరక్షులు మొదలుగ పదునాలుగుకంటె నధికము _ రథీతరగోత్రభేదములు. వాని కాంగీరస వైరూప _ రథీతర యని ముగ్గురు ప్రవరులు ఆంగీరస - వైరూప - పార్షదశ్వయనియు గలదు. ఆంగీరస పార్షదశ్వ వైరూపయనియు పఠింతురు.

ఇఁక విష్ణువృద్ధులు.

శఠులు _ మర్షణులు నని మొదలుగా నిరువది యెనిమిదికంటె నధికములు. విష్ణువృద్ధగోత్రభేదములు_ వాని కాంగీరస పౌరుకుత్సత్రా సదస్యయని ముగ్గురు ప్రవరులు.

ఇఁక ముద్గలులు.

సాత్యముగ్రియులు హిరణ్యస్తంబులు మొదలగు పదునెనిమిదికంటె నధికమైన ముద్గలగోత్ర భేదములున్నవి. వాని కాంగీరస భార్మ్యశ్వమౌద్గల్యయని ముగ్గురుప్రవరులు. మొదట తార్క్ష్యయనియు బఠింతురు, ఆంగీరస తార్క్ష్యమౌద్గల్యయనియుఁగలదు. ఈ యాఱు కేవలాంగిరో గణములతోను దమతమ గణమునుమాత్రము విడిచి పరస్పరమును మీఁదఁజెప్పిన గణములన్నిటితోఁగూడ వివాహము గావచ్చును. ఆంగిరోముని మొదట మూల పురుషులగు నెన మంత్రదు ఋషులలో గలియునందునఁ దత్సంతతులకు సగోత్రములేదు.

ద్విత్రిప్రవర సామ్యమును లేదు. హరిత కుత్సగోత్రములకు మాత్రము వివాహముగూడదు, ఏమనిన నొకపక్షమందు ద్విప్రవరసామ్యము న్నది ఇక అత్రులు నాలుగువిధములవారు ఎట్లనిన అత్రులు గవిష్ఠిరులు వాద్భుతకులు ముద్గలులునని.

అందత్రులు.

భూమిసంజ్ఞకులు. ఛాందిసంజ్ఞకులు, మొదలుగ తొంబదినాలుగుకంటె నధికము లత్రిగోత్రభేదములు వానికి ఆత్రేయ ఆర్చనానసశ్యావాశ్వయని ముగ్గురు ప్రవరులు

ఇఁక గవిష్ఠిరులు.

దక్షిసంజ్ఞకులు భలందనులు మొదలుగ నిరువదినాలుగు గవిష్ఠిరగోత్రభేదములు వానికి ఆత్రేయ ఆర్చనానసగావిష్ఠిరయని ముగ్గురు ప్రవరులు ఆత్రేయగావిష్ఠిర - పౌర్వాతిథయని మైననుండవచ్చును

ఇఁకవాద్భుతకులు

కాత్రేయ - అర్చనానస - వాద్భుతకయని ముగ్గురు ఇఁక ముద్గలులుగాని సంధినామకులు అర్ణవులు మొదలుగ బదింటిలోఁగా ముద్గలగోత్రభేదములు వాని కాంత్రేయ అర్చనానస - పౌర్వాతిథ యని ముగ్గురు క్వచిత్తుగానతిథులు వామరథ్యులు ననియును మంగలులు నీజివాపులు ధనంజయులునని మైదు గణములు వాడఁబడి యధికముగనున్నవి అందు మొదటి నాలుగింటికి నాత్రేయ - అర్చనానస అతిథయని ముగ్గురు ఆత్రేయ - అర్చనానస - గవిష్ఠరయని మైననుండవచ్చును సుమంగలులకు అత్రిసుమంగల శ్యావాశ్వయనియు మువ్వురు ప్రవరులు ధనంజయులకు - ఆత్రేయ అర్చనానసధానంజయ యనియు ముగ్గురు-

ఇఁక బాలేయులు

కౌద్రేయులు - శౌద్రేయులు - వామరథ్యులు మొదలగువారు అత్రికి దౌహిత్రులు - వారి కాత్రేయ వామరథ్య పౌత్రికయని మువ్వురు - ఇట్లత్రిగణము వారికందరకుఁ బరస్పరము వివాహము గూడదు- ఏమనిన గోత్రములకును ప్రవరులకు నైక్యమున్నది - అత్రి దౌహిత్రులకును వామరథ్యగణము మొదలగు వారికిని వాని నిష్ఠులతో గాని విశ్వామిత్రులతో గాని వివాహము గూడదు- ఇట్లత్రిగణము ముగిసెను-

ఇఁక విశ్వామిత్రులు

వారుపదిగణములు, కుశికులు లోహితులు - రౌక్షకులు- కామకాయనులు, అజులు, కతులు, ధనంజయులు, అఘమర్షణులు, పూరణులు, ఇంద్రకౌశికులు నని అందు కుశికులు, పర్ణజంఘులు వారకవ్యులు మొదలుగ డెబ్బదికంటె నెక్కుడుగ కుశిక గోత్రభేదము లున్నవి. వానికి విశ్వామిత్ర, దేవరాత, సౌదలయని ముగ్గురు ఇఁక లోహితులు కుడవక్యులు చక్రవర్ణాయనులు మొదలుక నైదింటికంటె నధికములు లోహిత గోత్రభేదములు రోహితులని కొందఱు పఠింతురు వానికి వైశ్వామిత్ర, అష్టక, లోహితయని మువ్వురు తుదన్నన యిద్దఱను వ్యత్యయముగ నయితము వైశ్వామిత్ర - మాధుచందన అష్టకయని యయినను ముగ్గురుగాని విశ్వామిత్ర అష్టకయని యిద్దరుగాని నుండవచ్చును. ఇఁక రౌక్షకులకు విశ్వామిత్ర - గాధినరైవణయని ముగ్గురు విశ్వామిత్ర - రౌక్షక - రైవణయని ముగ్గురైన నుండవచ్చును- వీరే రైవణులని మూఁడవగణమని యనఁబడుదురు-

ఇఁక కామకాయకులు

వైశ్వామిత్రులు దేవశ్రవసులు - దేవతరసులు మొదలుగ నైదిటిల్లోఁగా కామకాయన గోత్రభేదములున్నవి. కామకాయనులే శ్రీమతులనియుఁ బఠింపఁబడుదురు. వారికి వైశ్వామిత్ర - దేవశ్రవస దైవతరసయని మువ్వురు. ఇఁక అజులకు వైశ్వామిత్ర, మాధుచ్ఛంద, సాజయని మువ్వురు లేక వైశ్వామిత్ర అశ్మరథ వాధూలయని మువ్వురు.

ఇఁక కతులు.

ఔదుంబరి నామకులు, శైశిరి నామకులు మొదలుగ నిరువది కెక్కుఁడు కతగోత్రభేదములు వానికి వైశ్వామిత్ర కాత్య ఉత్కీల యని మువ్వురు.

ఇఁక ధనంజయులు.

పార్థివులు బంధులులు మొదలుగ నేడింటికిలోఁగా ధనంజయ గోత్రభేదములు. వానికి వైశ్వామిత్ర మాధుచ్ఛందసధానంజయని మువ్వురు, వైశ్వామిత్ర, మాధుచ్ఛందస, అఘమర్షణయని యైనను ముగ్గురు, ఇఁక బదునెన్మిదవ గణమైన యఘమర్షణులకు వైశ్వామిత్ర అఘమర్షణ కౌశికయని మువ్వురు. ఇఁక దొమ్మిదవగణమగు పూరణులకు వైశ్వామిత్ర పూరణయని యిద్దఱు. ఇఁక బదియవగణమింద్ర కౌశికులు వీరికి వైశ్వామిత్ర ఐంద్రకౌశిక యని యిద్దరు. ప్రవరులు ఇఁక కథకులకు వైశ్వామిత్ర కాథకయని ప్రవరులు. కొన్నిఁటిలో నింక నన్యమైన పదునొకండు గణము లధికముగఁ జెప్పఁబడినవి. ఎట్లనిన ఆశ్మరథ్యులు, సాహులులు, గాధినులు, వైణవులు, హిరణ్యరేతసులు, సువర్ణరేతసులు, కపోతరేతసులు శాలంకాయనులు-ఘృతకౌశికులు - కతకులు - రాహిణులునని అందాశ్మరథ్యులకు వైశ్వామిత్ర ఆశ్మరథ్యవాధులయని మువ్వురు రెండవగణము సాహులులకు వైశ్వామిత్ర సాహుల మాహులయని మువ్వురు ఇఁకమూఁడవ గణముగాధినులకు వైశ్వామిత్ర గాధినరైవణ యని మువ్వురు. వైణువయని పాఠాంతరమువీరే రేణువులనికూడ వాడఁబడుదురు ఉపవేణువులనియునందురు.

ఇక వైణువులకు వైశ్వామిత్ర గాధినరైణవయని ప్రవరులు. ఇఁక హిరణ్యరేతసులకు వైశ్వామిత్ర హైరణ్యరేతసయని యిద్దఱు ప్రవరులు. ఇక సువర్ణరేతసులకు వైశ్వామిత్ర సౌవర్ణరేతస యని యిద్దరు. ఇఁక కపోతరేతసులకు వైశ్వామిత్ర కపోతరేతసయని యిద్దఱు ఇక శాలంకాయనులకు వైశ్వామిత్ర శాలంకాయన కౌశికయని ముగ్గురు ఈశాలంకాయనులే కౌశికులనియు జహ్నువులనియుఁ జెప్పఁబడుదురు. ఘృతకౌశికులకు వైశ్వామిత్ర ఘృతకౌశికయని యిద్దఱు ప్రవరులు ఇఁక కథకులకు వైశ్వామిత్ర కాథకయని ప్రవరులు- ఇఁక రౌహిణులకు వైశ్వామిత్ర మాధుచ్ఛందస రౌహిణయని మువ్వురు ఈ వైశ్వామిత్ర గణములకన్నిటికిని బరస్పరము. వివాహము గూడదు. ఏమనిన గోత్రైక్యము ప్రవరైక్యముగూడ నున్నవి కుశికులకు దేవరాతుఁడను ప్రవరఋషి సమానుఁడు గనుక ప్రసిద్ధదేవరాతునికంటె భిన్నుఁడుగాకుండుటచే ముందుచెప్పెడి దేవరాతునికివలె జామదగ్న్యులతో వివాహములేదని తోఁచుచున్నది - మఱియు ధనంజయులకు వైశ్వామిత్రులతోను నత్రిగణము వారితోను వివాహములేదు. కతులకు భారద్వాజులతోడను విశ్వామిత్రగణములవారితోడనువివాహము గూడదు. ఏమనిన వీరు రెండు గోత్రములలో నున్నవారు. ఇట్లు విశ్వామిత్రగణము ముగిసెను.

ఇఁక కశ్యపులు.

మూఁడు విధములు, నిధ్రువులు. రేభులు, శాండిలులునని అందు నిధ్రువులు కశ్యపులు అష్టాంగీరసులు మొదలుగ నూట నలుబదింటికి లోపుగా నిధ్రువగోత్రభేదములు వానికి కాశ్యప ఆవత్సార నైధ్రువ యని మువ్వురు నిర్ణయసింధువునందు నిధ్రువగణముపైన కశ్యపగణము జెప్పి కశ్యపులకు కాశ్యప ఆవత్సార అసితయని ముగ్గురు ప్రవరులని చెప్పిరి. అందు శిష్టాచారమును గలదు.

ఇఁక రేభులకు

కాశ్యప వత్సార రైభ్య. యని మువ్వురు.

ఇఁక శాండిలులు.

కోపాలులు ఉదమేఘులు మొదలుగ నరువదికిలోఁగా శాండిల్య గోత్రభేదములు వానికి కాశ్యప ఆవత్సార శాండిల్యయని మువ్వురు. ప్రవరులు శాండిల్యునిచోట దేవలుఁడైన నుండును. అసితుఁడైన నుండును కాశ్యపాసిత దేవలయనియుం గలదు. కాశ్యప దేవల అసిత యనియును గలదు. దేవల అసిత యిద్దరేయనియుగలదు. ఈకశ్యపగణము వారికి బరస్పరమును వివాహముగూడదు. ఏమనిన గోత్రైక్యము ప్రవరైక్యముగూడ నున్నది.

ఇఁక వసిష్ఠులు

వారు నాలుగువిధములు వసిష్ఠులు కుండినులు ఉపమన్యువులు పరాశరులు నని అందు వసిష్ఠులు వైతాలకవి నామకులు రకి యనఁబడు వారు మొదలుగ నరువదికంటె నధికములు వసిష్ఠగోత్రభేదములు వారికి వాసిష్ఠ - ఇంద్రప్రమద - ఆభరద్వసు అని మువ్వురు వాసిష్ఠ యని యొకడైన నుండనగును-

ఇఁక కుండినులు

లోహితాయనులు - గుగ్గులులు- మొదలుగ నిరువదేనిటికంటె లోఁగాకుండిన గోత్రభేదములు- వానికి వాసిష్ఠమైత్రావరుణ కౌండిన్య యని మువ్వురు ప్రవరులు.

ఇఁక నుపమన్యువులు

ఔదలిసంజ్ఞకులు మాండలేఖి సంజ్ఞగలవారుననిడెబ్బదికి తక్కువగ నుపమన్యుగోత్రభేదములు వానికి వాసిష్ఠ- ఇంద్రప్రమద- ఆభరద్వసు అని మువ్వురు- ఆభరద్వసవ్యయనియు పాఠముగలదు- వాసిష్ఠ ఆభరద్వసు - ఇంద్రప్రమద యని ముగ్గురైనను- ఆభరద్వసు - వాసిష్ఠ ఇంద్రప్రమదయనియైనను గలరు

ఇఁకపరాశరులు

వాజిసంజ్ఞకులు మొదలుగ నలుబదేడిటికిలోఁగా పరాశరగోత్ర భేదములు వానికి వాసిష్ఠ - శాక్త్య - పరాశర్యయని ముగ్గురు. ఈ వాసిష్ఠ గణమువారికందఱకు బరస్పరమును వివాహముగూడదు. ఇట్లు వసిష్ఠగణము ముగిసెను. ఇఁకనగస్త్యగణమువారు పది విధములు ఇధ్మవాహులు - సాంభవాహులు - సోమవాహులు - యజ్ఞవాహులు దర్భవాహులు - సారవాహులు - అగస్తిసంజ్ఞికులు పూర్ణమాసులు వామోదకులు - పాణికులునని - అందు ఇధ్మవాహులు - విశాలాద్యులు స్థాలనాయనులు మొదలుగ నేఁబది కెక్కువగా నిధ్మవాహ గోత్రభేదములు వాని కాగస్త్యదార్ఢ్యచ్యుత ఇధ్మవాహయనిముప్వూరు అగస్త్యయని - యొకఁడేయైనను గావచ్చును ఇఁక సాంభవాహుల కాగస్త్య - దార్ఢ్యచ్యుత సాంభవాహయని ముప్వూరు - సోమవాహులకు నాగస్త్యదార్ఢ్యచ్యుత సోమవాహ యని ముప్వూరు- ఇట్లు యజ్ఞవాహులకు నాగస్త్య - దార్ఢ్యచ్యుత యజ్ఞవాహయని ముప్వూరు ఇట్లు దర్భవాహులకు నాగస్త్య దార్ఢ్యచ్యుత దర్భవాహయనియు సారవాహులకు నాగస్త్యదార్ఢ్యచ్యుత సారవాహయనియు నూహించునది. అగస్తియను వారికి ఆగస్త్యమాహేంద్ర మాయోభువయని ముప్వూరు-

ఇఁక పౌర్ణమాసులు.

కాగస్త్య పౌర్ణమాస - పారణయని ముప్వూరు వాహేమోదకులకు ఆగస్త్య - హైమవర్చి - హైమోదక యని ముప్వూరు.

పాణికులకు.

అగస్త్యవైనాయక - పాణిక యని ముప్వూరు. ఈ యగస్తిగణమువారి కందరకు వివాహము కూడదు. ఏమనిన సగోత్రత్వము సప్రవరత్వముఁగూడ నున్నది. ఇట్లగస్తిగణము ముగిసెను.

ఇఁక ద్వ్యాగోత్రులు.

ఇందు భరద్వాజగోత్రుఁడైన శుంగునికి విశ్వామిత్రగోత్రుఁడైన శైశిరియొక్క క్షేత్రమందుఁ బుట్టినవాఁడు శౌంగశైశిరి యను ఋషి. గోత్రలక్షణా క్రాంతుఁడగుటచే గోత్రఋషి యయ్యెను. అట్టి శౌంగశైశిరి గోత్రమునకు - ఆంగీరస - బార్హస్పత్య - భారద్వాజ శౌంగశైశిరియని యైదుగురు ప్రవరులు. ఆంగీరస - బార్హస్పత్య- భారద్వాజకాత్య అక్షీలయనియైనను ఆంగీరస, కాత్య- అక్షీలయని ముప్వురైనను భరద్వాజ - కాత్య అక్షీల యని యైన నుండవచ్చును. వీరికి సర్వభరద్వాజులతోఁ సర్వవిశ్వామిత్రులతోఁజను వివాహము గూడదు.

ఇఁక సంకృతులు

పూతిమాషులు తడిసంజ్ఞకులు మొదలుగ నిరువదెన్మిదింటికి దక్కువగా సంకృతి గోత్రభేదము లున్నవి. వాని కాంగీరస - గౌరవీత సాంకృత్య యని ముప్వూరు శాక్త్య- గౌరవీత - సాంకృత్యయని యైనను శాక్త్య - సాంకృత్య - గౌరివీత యని యైన నుండవచ్చును. వీరికి స్వగణమువారగు పూతిమాషాదులతోడను సర్వవాసిష్ఠగణముల తోడను సహార్వసిష్ఠ సంజ్ఞగల ముందు చెప్పెడి లౌగాక్షి సంజ్ఞికుల తోడను వివాహముగూడదు. కేవలాంగిరో గణములతో మాత్రము వివాహము కావచ్చును. ఆంగీరసులైనను సగోత్రత్వము లేదు. ద్విప్రవరసామ్యమును లేదు. కొందఱు భారద్వాజాంగీరసులని యొప్పుకొని భారద్వాజ- శౌంగ- శైశిరగణములతోడ వివాహము లేదనిరి. గాని భారద్వాజులనుటకు దృఢప్రమాణము లేనందున నది యసంగతము. ప్రయోగపారిజాతమను గ్రంథము కాశ్యపులతోఁగూడ వీరికి వివాహముగూడదని జెప్పినది. గాని యచట హేతువు విచారింప వలెనని కౌంస్తుభమున నున్నది.

ఇఁక లౌగాక్షులు.

దర్భాయణులు మొదలుగ ముప్పదెన్మిదింటికి నెక్కుడుగా లౌగాక్షి గోత్రభేదములువానికి కాశ్యప- వత్సార వాసిష్ఠ-యని ముప్వురు కాశ్యప వత్సార - అసిత - యని రైనను వీరే యహర్వసిష్ఠులు నక్తంకాశ్యపులు - అనఁగా పగలు- వసిష్ఠగణములోను రాత్రి కశ్యప గణములోను నుండుదురని తాత్పర్యము. కనుకనే పగటికర్మమునందు వాసిష్ఠత్వమునుబట్టి క్రియను జేతురు రాత్రి కర్మమునందు కాశ్యపత్వమునకుఁ దగినకార్యము నొందుదురు వీరికి సర్వకాశ్యపులతోడను సర్వవసిష్ఠులతోడను సంకృతి సంజ్ఞికులతోడను వివాహము కూడదు. ఇఁక స్మృత్యర్థసారాదులలోఁ జెప్పిన ద్విగోత్రులయిన దేవరాతులకు వైశ్వామిత్ర దేవరాత - ఔదల యని ముప్వురు వీరికి సర్వజామదగ్న్యులతోడను విశ్వామిత్రులతోడను వివాహముగూడదు. ధనంజయులకు విశ్వామిత్ర - మాధుచ్ఛందస - ధనంజయయని ముగ్గురు ప్రవరులు వీరికి సర్వవిశ్వామిత్రులతోడ నత్రిగణమువారితోడను వివాహము గూడదు. ఈ గణము విశ్వామిత్రగణమందు మున్ను చెప్పఁబడినది. జాతూకర్ణ్యులకు వాసిష్ఠ ఆత్రేయ- జాతూకర్ణ్య యని ముప్వురు వీరికి వాసిష్ఠులతోడను నత్రిగణముతోడను వివాహము గూడదు. ఈ గణము వసిష్ఠగణములో ధర్మసింధువులోఁ జెప్పఁబడినది. మీఁద నత్రిగణములోఁ జెప్పిన వామరథ్యాదులకును అత్రిదౌహిత్రులకును వాసిష్ఠులతోడను అత్రులతోడను వివాహము లేదు. అత్రివిశ్వామిత్ర గణములతోఁగూడందని కొందఱు మీఁద భరద్వాజగణములో ఋక్షగణమున కంతర్గణముగఁ జెప్పఁబడిన కపిలులకు ఆంగీరస - బార్హస్పత్య భారద్వాజ - వాందన - మాతవచస యని పంచప్రవర ఋషులుగల వారికి విశ్వామిత్రభరద్వాజ గణములతో వివాహము లేదు. మీఁద విశ్వామిత్ర గణములోఁ జెప్పిన కతులకు వైశ్వామిత్ర- కాత్రి- అక్షీల యని త్రిప్రవరులకు విశ్వామిత్ర భరద్వాజగణములతో వివాహము లేదు. ఈ న్యాయముచేతనే భిన్నగోత్రజుఁడైన దత్తకుఁడు మొదలగు

వారికి నిప్పటివారికి నివి రెండుగోత్రములగుటచే జనక పాలకులకు తండ్రులిద్దఱి సగోత్రులతోడను వివాహముగూడదు. ఇక్కడ పురుషాంతరముల లెక్కచే నూఱుగురుపురుషుల దాటినను ద్విగోత్రిత్వము పోనేరదు. క్షత్రియ వైశ్యులకుఁ బురోహితులగు గోత్రప్రవరులయ్యెదరని సిద్ధాంతము ఇఁకఁ దనగోత్రమెఱుఁగనిచో నుపనయనమం దాచార్యుఁడగు పురుషుని గోత్రప్రవరములచేతనే కర్మములును వివాహాతన్నిషేధములు నని యెఱుంగునది. ఆచార్యుని గోత్రముగూడఁ దెలియనిచో నెవ్వరికై నదననిచ్చినవారి గోత్రమును ప్రవరులను గ్రహించునది. ఇఁక మాతృగోత్రము వర్జించుటకునిర్ణయము అపుడు మాతృగోత్రమనఁగా మాతామహునిగోత్రమే వర్జింపవలయును. అదియును గాంధర్వ వివాహమాడిన స్త్రీకిఁ బుట్టిన పుత్రులకందరకె వర్జ్యము- బ్రాహ్మవివాహమాడిన స్త్రీకిఁ బుట్టినచో నందరకు వర్జింప నక్కఱ లేదు. మఱేమనిన మాధ్యందినశాఖీయులకు మాత్రమే మాతామహగోత్రము వర్జ్యము. ,, మాతృగోత్రము మాధ్యందినీయానః,, మని సత్యాషాఢ వచనమున్నది. అట్లనే యంతట శిష్టాచారముగూడ నగపడుచున్నది. ఇఁక సగోత్రాది వివాహములందుఁ బ్రాయశ్చిత్తము। అందజ్ఞానముచే సగోత్రకన్యనుగాని సప్రవరకన్యనుగాని వివాహమాడినచో నట్టిస్త్రీని విడిచి చాంద్రాయణ ప్రాయశ్చిత్తముఁ జేయవలయును. బుద్ధిపూర్వకముగా జరిగినచో ద్విగుణ ప్రాయశ్చిత్తముఁ జేయవలయును. ఇట్లు కన్యకు సగము ప్రాయశ్చిత్తముఁ జేయునది. అట్లు సపిండ స్త్రీ వివాహమునందును జేయునది. ఇఁక కన్యను విడుచుట యనఁగా బ్రాహ్మణకన్యకే యనియు సంభోగమందును ధర్మకార్యమందు నీ రెండిటియందే యనియుఁ దెలియవలెను. ,, మాతృవత్పరిపాలయేత్ ,, అని యన్నాదులిచ్చి సంరక్షించుట విధింపఁబడియే యున్నది. కొందరు సగోత్రకన్యావివాహమై సంభోగించినచో నట్టి వివాహమునకు ప్రాయశ్చిత్తమగు చాంద్రాయణమును తత్సంభోగమునకుఁ బ్రాయశ్చిత్తమగు చాంద్రాయణద్వయాదికమును జ్ఞానపూర్వకమైనచో మఱియు నధికమును గల్పింపవలెనందురు. మఱి

కొందరు ,, గురుతల్పవ్రతాచ్ఛుద్ధ్యేత్ ,, అని వచనమున్నందున గురుభార్యాగమన సామ్యముచే నాలుసంవత్సరములు ప్రాయశ్చిత్తమును ప్రమాదమున నైనచో మూఁడు సంవత్సరములుగాని రెండు చాంద్రాయణములుగాని చేయునది యనిరి. అజ్ఞానముచే సగోత్రవివాహమైనచో దాని సంతానము జనకుని ప్రాయశ్చిత్తమైన పిమ్మట కాశ్యప గోత్రముచే వ్యవహరింపఁబడును. గాని త్యజింపవలనుగాదు. జ్ఞానపూర్వకముగా సగోత్ర స్త్రీయందుఁ బుట్టించిన సంతతికి చండాలత్వమే. ఎట్లనిన ఆరూఢపతితాపత్యం బ్రాహ్మణ్యాం యశ్చ శూద్రజః। సగోత్రోజాసుతశ్చైవ చండాలాస్త్రయ ఈరితాః॥ అనఁగా జాతిభ్రష్టుని సంతతియు బ్రాహ్మణ స్త్రీయందు శూద్రునికిఁబుట్టినవాఁడును సగోత్ర కన్యను వివాహమై దానియందుఁ గన్నసంతతియు ఈ ముగ్వురు చండాలురే అని యమస్మృతి యున్నది మఱియు వివాహమం దితరములైన నిషేధములు ,, ప్రత్యుద్వాహో నైవకార్యో నైకస్మై దుహితృద్వయం। నచైకజన్యయోః పుంసో రేకజన్యేతు కన్యకే। ,, అనఁగా వావిమాత్రము కుదుర్చుకొని యొకని కన్యను దనకుమారునికి దన కన్యను దిరిగి యతనికుమారునికిచ్చి వివాహములుచేయుట ఇదియే కుండమార్పులుగా వ్యవహరింపు చున్నారు. అదియును నొక వరునికి దనకన్యల నిద్దరనిచ్చి వివాహము చేయుటయు నేకగర్భజనితులైన పురుషులకు నేకగర్భజనితులయిన కన్యల నిచ్చుటయును నిషిద్ధము లని యర్థము దీనికి గత్యంతరము. సోదరులైన వరులకు నేకగర్భజాతలగు కన్యల నిచ్చుటకు సంవత్సరము మొదలగుకాలము వ్యవధానమైయున్నను మహాగిరినద్యాదులు వ్యవధానముగ నున్నచో నేక కాలమందైనను వివాహముఁ జేయవచ్చును. ఒకని కిద్దఱు సోదరకన్యల నిచ్చుట క్రమముగా మొదట నిచ్చిన కన్యక మృతినొందినచో జరుగవచ్చును. మహాదారిద్ర్యాది నిర్బంధములు కల్గినచోఁ బ్రత్యుద్వాహమనఁగఁ గుండమార్పుగఁ జేయవచ్చును. సోదరులకు సమాన సంస్కారము సంవత్సరములోఁగా జేయఁగూడదు.

మఱికొన్ని ధర్మశాస్త్ర సాంప్రదాయములు.

వివాహము నొక సంవత్సరములోఁ జేయఁగూడదు. గృహప్రవేశమునకు నిషేధము లేనందున గృహప్రవేశానంతరము వివాహము జేయవచ్చును. సోదరులైన పుత్రులకుఁగాని కన్యాపుత్రులకుఁగాని కేవల కన్యలకేగాని వివాహము లాఱుమాసములలో మిగుల నిషిద్ధములు పురుషత్రయ స్వరూపమైన కులమందు వివాహము జరిగినపైన నుపనయనము గూడదు. అనఁగా నాఱుమాసములలోఁగాఁ గూడదనుట ఆఱుమాసములలో శుభకార్యములు మూఁడు చేయఁగూడదు. ఇక్కడ శుభకార్య మనఁగ వివాహోపనయనములలో నొకటియే కనుక గర్భాధాననామకర్మాది సంస్కారములుమూఁడైనను నిషేధము లేదు. మఱియు గర్భాధానాదులలో నొకటిఁగలిపి నాలుగైనవని యూహచేయుటకు నవకాశము లేదు. ,, నాగ్నికార్యత్రయంభవేత్ ,, అనువచనముతో నేక వాక్యతగలుగుటనని తోఁచుచున్నది. భిన్నోదరుల కగ్నికార్యములు మూఁడుజరిగినను దోషము లేదని కొందఱు మఱికొందరు ,, నకుర్యాన్మంగలత్రయం ,, అను వచనమునకు భిన్నవాక్యార్థమని యంగీకరించి యే శుభకార్యములైనను మూఁడు గూడదనిరి. పురుషుని వివాహముచేసి యాఱుమాసములలో స్త్రీ వివాహముఁ జేయఁగూడదు. పెద్ద మంగళకార్యముఁ జేసిన పిదప స్వల్పమంగళముఁ జేయఁగూడదు. బాహ్యమంటపమందుఁ జేసినది పెద్దమంగళము ఇతరము లఘుమంగళము ప్రాప్తకాలములైన గర్భాధానాదుల కినిషేధము లేదు. ఇట్లు ప్రాప్తకాలములైన నైమిత్తికశాంతి మొదలగువానికిని నిషేధములేదు. గాని వాని సమయము దాటినచోఁ జేయఁగూడదు. ఇట్లు వ్రతోద్యాపనాదులును గృహప్రవేశాదులును లఘుమంగళములగుటచే వివాహానంతరము నిషిద్ధములు. ఇట్లు నిషేధములు. నాల్గును ముగ్గురు పురుషులలోనగుకులమం దాఱు మాసములకులోఁగానని తెలియవలెను. మఱికొందఱు ముండనద్వయమునకు

నుపనయనముపైన చౌలమునకును నిషేధమనిరి. ఇంక వీని కవకాశము సోదరులకు సమానసంస్కారములును వివాహములును నిబ్బందిలో సంవత్సరభేదము గలిగినచోఁ జేయవచ్చును. అట్లు నాలుగు దినములుగాని యొకదినముగాని వ్యవధానముచేఁ జేయవచ్చును. అతి నిర్బంధమైనచో నేకదినమందైనను కర్తృభేదముచేఁగాని మండపభేదముచేఁగాని చేయవచ్చును. ఇద్దరు చేయువారైనచో నొక లగ్నమందైనను నొక గృహమందే భిన్నోదరులకు వివాహముఁ జేయవచ్చును. ఇట్లు మీఁదఁ జెప్పిన నాలుగు నిషేధములందును వత్సరభేదమున్నచో దోషములేదు. కవలలుగాఁ బుట్టినవారికి నొక్క కాలమం దొక్క మండపముపై జేసిన సమానసంస్కారములకు దోషములేదు. ఇట్లు సవతిబిడ్డలకు సమానసంస్కారము లాఱుమాసములలోఁగాఁ జేసినను దోషములేదు. మఱియు సవతియొక్క చెల్లెండ్రకు నొక్క దినమందే యొక్క మండపమున వేదికలు వేరుగ వివాహముచే దోషములేదనికొందరు ముగ్గురు పురుషులకులోఁగా నేకకులమందు మంళగకార్యము జరిగినపైన ముండనముతోఁగూడిన యుపనయన చౌలాదులు చేయఁగూడదు. మీఁదఁ జెప్పినచోట్ల నంతటను పురుషత్రయగణన యెల్లులనిన వివాహప్రతికూల విచారమైన పైన నిరూపింపఁబడును. ముండనకర్మమనఁగ చౌలము ఉపనయనసంస్కారాదికము ఆధానము మొదలగునదియు నభ్యుదయకమున కిచ్ఛచే సర్వప్రాయశ్చిత్తాదికము క్షౌరవిధిలోనుండును గనుక తీర్థయాత్రాదికముగూడదు ఉపనయనము మాత్రము కాత్యాయన మతమందు వేరుగాజెప్పిరి. గాని ముండనరూపముగాదు. గనుక వివాహానంతరమందుఁ జేయవచ్చును. ఇతరులమతమందు ముండనరూపము గనుక చేయఁగూడదు. తల్లిఁ దండ్రుల కత్యంతక్రియ జేయుటకు బ్రాప్తమైన

కాలంబున నాకస్మిక ప్రాయశ్చిత్త ముండనము. మరణము సమీపించినపుడు సర్వప్రాయశ్చిత్తము కొఱకైన ముండనమును జేయవలసినదేగాని నిషేధములేదు. ఏమనిన నవి నిత్యములు ఇట్లు దర్శపూర్ణమాసములు చేయునపుడును చాతుర్మాస్యము చేయునపుడును ముండనమునకు దోషములేదు. సరియేకాని ,, ముండనంచౌలమిత్యుక్తం వ్రతోద్వాహౌతుమంగళం ,, అని వచనమున్నది. ముండనమనఁగా చౌలమని ఉపనయన వివాహములు మంగళమనఁబడునని ముండన ముండనములు స్పష్టముగాఁ జూపఁబడుచున్నవి. కాఁబట్టి యట్టి పరిగణనములో నాధానాదులు పడనందున వానికి నిషేధము రానేరదు. ముండనశబ్దార్థముగాకున్న యాధానాదులకు నీవెల్లుమీఁద నిషేధము వ్రాసితివని శంకింపఁగూడదు. ఏమనిన నట్లు వాక్యముచే ముండనము చౌలమని చూపించుట యుదాహరణము కొఱకుఁగాని. అట్లుగానిచో ,, వ్రతోద్వాహాన్నచౌలకమ్ ,, అని అనఁగా నుపనయన వివాహముల పైన చౌలముఁజేయఁగూడదని స్పష్టముగనే నిషేధింపవచ్చును. ,, మండపాన్నతుముండనమ్ ,, అనఁగ మండనముపైన ముండనము చేయంగూడదని ముండన మను సామన్యశబ్దముచే నిషేధింపఁ బ్రయత్న మెందులకుఁ జేయవలెను. కాఁబట్టి గర్భాదానాది లఘుమంగళములకంటెను వివాహాదిగురు మంగళములకంటెను పైన యధానాది ముండనము సహితము జేయఁగూడదనియే నిషేధవచనమునకు తాత్పర్యము మఱియేమనిన నట్టిసామాన్య నిషేధమున యొక యుదాహరణముఁ జూపింపవలెనని ముండన మనఁగ చౌలమనియు

ముండనమనఁగ వివాహాదులునని వచనము చూపించుచున్నది. కనుక నాథానాదులకును నిషేధము సిద్ధమే అల్లైనచో పురుషత్రయాత్మకమైన కులమందందఱి గృహములయందును బహుకర్మములు నిలిచి పోవును మఱి యేమిగతి యనిన వివాహోపనయన చౌలములైనపైన మంగళములందును పిండదానాదికమందును మాసము మొదలగు స్వల్పకాలమువరకే ప్రతిబంధకము సంగీకరించినట్లును పిత్రాదులలో నెవ్వరైన మృతినొందినచో స్వల్పకాలమే ప్రతికూలించుటనిర్ణయించినట్లును లఘుమంగళము జరిగినపైన మాసము మొదలైనయల్పకాలమువరకే ముండన కర్మమునకు నిషేధము యుక్తిచేఁ గల్పింపవలెనని తోఁచుచున్నది ప్రాచీన నిబంధన గ్రంథములం దీవిషయమై విశేషము కనఁబడదు ఇట్లు ముండనముండన నిర్ణయము.

గ్రంథశ్చాయంసమాప్తః.

భక్తవిజయము.

శ్రీగురుభక్తవిజయము.

మనల జీవితకాలంబంతయు నిద్రాహారదివ్యాపారంబులయందే మగ్నంబై కడచి పోవుచున్నది.

శ్లో॥ ఆహారనిద్రాభయమైథునాని సమానమేతత్పశుభిః నరాణాం।
జ్ఞానంనరాణామధికం విశేషోజ్ఞానేనహీనః పశుభిస్సమానః॥

అని ప్రమాణముననుసరించి మానవులు ఇహపరసాధకంబులైన ఏఘనకార్యంబులచేతను సార్థకంబై యెప్పుడు ప్రాచీనులగుఋషి వర్యులన్ననో ఐహికంబును తుచ్ఛీకరించి పారత్రికంబుచే పరమభాగ్యంబని